
వెల్గటూర్: పార్టీలో చేరిన యువకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్


కథలాపూర్: వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడకు మేక పిల్ల బహుమతిగా ఇస్తున్న తాండ్ర్యాల యాదవులు


గోదావరిఖని: రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు హారతి ఇస్తున్న మహిళ


గంగాధర : సర్వారెడ్డిపల్లిలో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

# జనంలోకి 'బలగం'

## ప్రచారంలో కుటుంబసమేతంగా

- నియోజకవర్గాల్లో 'నలు'వైపులా ముమ్మర ప్రచారం
- ఓటర్లతో మమేకమవుతున్న అభ్యర్థులు
- వారికి మద్దతుగా సతీమణులు, తనయులు, కోడళ్లు
- పల్లె, పట్టణ ప్రజానీకంతో మమేకం
- గడపగడపకూ వెళ్లి మ్యానిఫెస్టోనూ చూపుతూ ఓట్ల అభ్యర్థన

పెద్దపల్లి, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఆగస్టు 21న అన్ని పార్టీల కంటే ముందు అభ్యర్థులను ప్రకటించారు. ఆ వెంటే క్యాండిడేట్లు రంగంలోకి దిగారు. దాదాపు రెండు నెలలుగా ప్రజాక్షేత్రంలో కలియదిరుగుతున్నారు. నిత్యం జనంతో మమేకమవుతూ, ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తమను ఆశీర్వదిస్తే రాబోయే ఐదేళ్లలో నియోజకవర్గాలను మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెబుతున్నారు. వీరికి తోడుగా కుటుంబసభ్యులు కూడా ఎన్నికల క్షేత్రంలోకి దిగారు. సతీమణులు, కొడుకులు, బిడ్డలు, కోడళ్లు ముమ్మర ప్రచారానికి నడుం బిగించారు. నియోజకవర్గాల్లో నలువైపులా కలియదిరుగుతున్నారు. పల్లె పట్టణం అనే తేడా లేకుండా అంతటా హోరెత్తిస్తున్నారు. సర్కారు పథకాల లబ్ధిదారులను కలుస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్నారు. మ్యానిఫెస్టోను చూపుతూ చేపట్టబోయే అభివృద్ధి పనులు, కొత్త స్కీంల గురించి విడమరిచి చెబుతున్నారు. తెలంగాణ రాకముందు, వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని, ప్రజల జీవితాల్లో మార్పులను గమనించాలని కోరుతున్నారు. మళ్లీ కారు గుర్తుకు ఓటేసి ఆదరించాలని విజ్ఞప్తిచేస్తున్నారు.


కరీంనగర్: ఆర్టీసీ సమ్మేళనంలో భోజనం వడ్డిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్


మెట్‌పల్లి రూరల్: ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు


కొత్తపల్లి: మల్కాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి గంగుల సతీమణి రజిత



సుల్తానాబాద్ :10 వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలతరెడ్డి


ఓదెల: శానగొండలో బీఆర్ఎస్ అభ్యర్థి దాసరికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ప్రశాంత్‌రెడ్డి

### జనంలోనే దాసరి పరివారం

పెద్దపల్లి నియోజకవర్గ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి వెంటే కుటుంబసభ్యులు ప్రచారంలోకి దిగారు. ఎమ్మెల్యే 131 గ్రామ పంచాయతీల్లో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించగా, ఆయన సతీమణి పుష్పలత కాల్వశ్రీరాంపూర్, ఓదెల, జూలపల్లి మండలాల్లో ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. గడపగడపకూ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు. మనోహర్‌రెడ్డి కోడలు పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి పట్టణంలోని ఓటర్లపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు వార్డుల్లో కలియదిరుగుతున్నారు. ఇంటింటికీ వెళ్లి మహిళలు, వృద్ధులను ఆత్మీయంగా పలుకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. మనోహర్‌రెడ్డి తనయుడు ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి నియోజకవర్గంలో ముమ్మర ప్రచారం చేస్తున్నారు. కాల్వశ్రీరాంపూర్, ఓదెల, సుల్తానాబాద్ మండలాల్లో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రశాంత్‌రెడ్డి రాక సందర్భంగా గ్రామాల ప్రధాన కూడళ్ల వద్ద యువత ఘన స్వాగతం పలుకుతూ గ్రామాల్లో ర్యాలీలు తీస్తున్నారు. గ్రామాల్లో ర్యాలీల సందర్భంగా యువత ప్రచారం బీఆర్ఎస్‌కు మంచి ఊపును తెస్తున్నారు. ఇప్పటికే మూడు మండలాల్లోని ఎనిమిది గ్రామాల్లో ప్రచారం నిర్వహించగా మిగతా గ్రామాలతో పాటుగా మండలాల్లోనూ ప్రచారం నిర్వహించనున్నారు.


పెద్దపల్లి: ప్రచారంలో దాసరి మనోహర్‌రెడ్డి కోడలు, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి


సుల్తానాబాద్ : ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి పుష్పలత


రామగిరి మండలంలో ప్రచారం చేస్తున్న మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సతీమణి శైలజ

### ప్రజాక్షేత్రంలో పుట్ట మధు కుటుంబం

మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ తన దైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. మంథని నియోజకవర్గం పెద్దపల్లి, భూపాల్‌పల్లి జిల్లాల్లో విస్తరించి ఉండగా, ప్రతి పల్లెకూ వెళ్తున్నారు. నియోజకవర్గంలో 167 పంచాయతీలు ఉండగా, ఇప్పటికే 97 గ్రామాల్లో 311కిలో మీటర్ల ప్రజా ఆశీర్వాద యాత్ర పూర్తి చేశారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 15 వరకు ఈ యాత్ర పూర్తి కాగా, తర్వాత కూడా ప్రతి గ్రామానికి వెళ్తూ ప్రజల మధ్యే ఉంటున్నారు. ఆయనకు మద్దతుగా కుటుంబసభ్యులు విజయం కోసం కదనరంగంలోకి దిగారు. అభ్యర్థిత్వం ఖరారైన తెల్లారి నుంచే ప్రచారపర్వంలో దూసుకెళ్తున్నారు. ఆయన సతీమణి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ శైలజ, కొడుకు శ్రీహర్ష ముగ్గురు తలోదిక్కునా ముమ్మర ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శైలజ మంథని పట్టణ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించారు. 13 వార్డుల్లో ఫస్ట్ పేస్ ప్రచారం పూర్తి చేశారు. అలాగే తన పరిధిలోని పల్లెలను చుట్టేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మహిళలకు బొట్టుపెట్టి బీఆర్ఎస్ అభ్యర్థిని ఆదరించాలని అర్థిస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కలిగే అనర్థాలను వివరిస్తూ ముందుకుసాగుతున్నారు. కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి చోటివ్వాలని విజ్ఞప్తిచేస్తున్నారు. తనయుడు శ్రీహర్ష తండ్రి పాదయాత్రకు అన్నీ తానై నిలిచారు. నాన్న వెంట అడుగులు వేస్తూనే ప్రచార పర్వాన్ని దగ్గరుండి పూర్తి చేయించారు. ఈ పాదయాత్ర నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లోని 97గ్రామాల్లో సాగగా, తండ్రి వెంటే ముందుకెళ్లి యువతలో ఉత్సాహం నింపారు. మరోసారి గ్రామాలను చుట్టి వచ్చేలా ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.


ధర్మారం: ఖిలావనపర్తిలో ప్రచారం చేస్తున్న మంత్రి ఈశ్వర్ కూతురు నందిని

### ప్రచార పర్వంలో కొప్పుల కుటుంబసభ్యులు

అసెంబ్లీ ఎన్నికల నగార మోగిన వెంటనే ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లోని తన ధర్మపురకి నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో గులాబీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. కుల సంఘాలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాన్ని సిద్ధం చేశారు. ధర్మపురి గడ్డపై మళ్లీ గులాబీ జెండాను ఎగురవేయాలని దిశానిర్దేశం చేశారు. పలు గ్రామాల్లో ప్రజాఆశీర్వాద సభలు నిర్వహించారు. కూడళ్లలో ఏర్పాటు చేసిన మీటింగ్‌ల్లో తన హయాంలో చేపట్టిన పనులను వివరించారు. ప్రత్యేక పోరులో పోషించిన పాత్రను గుర్తుచేశారు. అలాగే ఆయన సతీమణి కొప్పుల స్నేహలత, కూతురు నందిని 20 రోజుల నుంచి ఊరూరా ముమ్మర ప్రచారం చేస్తున్నారు. గడపగడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను పంచుతూ..మహిళలకు బొట్టుపెట్టి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ధర్మపురి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ ముందుకెళ్తున్నారు. స్నేహలత కొప్పుల సేవాసమితి చైర్‌పర్సన్‌గా తాను చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరిస్తున్నారు. మళ్లీ గెలిస్తే చేపట్టబోయే పనులును తెలియజేస్తున్నారు. ప్రజలు స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేస్తున్నారు.


వెల్గటూర్: చెగ్యాంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ భార్య స్నేహలత ప్రచారం


కథలాపూర్: తాండ్ర్యాలలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు స్వాగతం పలుకుతున్న ప్రజలు


జగిత్యాల కలెక్టరేట్: దివ్యాంగునితో అప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్


మల్లాపూర్: రాఘవపేటలో బీఆర్ఎస్ ఆభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు తిలకం దిద్దుతున్న మహిళ